# తపస్వి - క్రీడా/సినిమా

తెలుగు దినపత్రిక

సంపుటి: 01 | సంచిక: 228

( టీ మీడియా అనుబంధం )

T MEDIA TELUGU DIGITAL


# పడిక్కల్ శతకమోత.. గాలే టెస్టులో తొలిరోజు టీమిండియాదే..!




**భారత్ తొలి రోజు స్కోర్**

**288/2** (90 ఓవర్లు)

దేవ్‌దత్ పడిక్కల్ 131*

కేఎల్ రాహుల్ 77 (రిటైర్డ్ హర్ట్)

రిషభ్ పంత్ 27*

**గాలే టెస్టు - తొలి రోజు**

గాలే టెస్టులో తొలిరోజ్ భారత జట్టు పటిష్ట స్థితిలో నిలిచింది. శ్రీలంక స్పిన్నర్లను సమర్థంగా ఎదుర్కొన్న దేవ్‌దత్ పడిక్కల్(131 నాటౌట్) తొలి శతకంతో చెలరేగి భారీ స్కోరందించాడు. కేఎల్ రాహుల్(77 రిటైర్డ్ హర్ట్) అర్ధ శతకంతో మెరవగా.. ఇద్దరూ 150 ప్లస్ భాగస్వామ్యం నెలకొల్పారు. టీ బ్రేక్ అనంతరం వర్షం అంతరాయం కలిగించినా.. రిషభ్ పంత్(27 నాటౌట్)తో పడిక్కల్ యాభై రన్స్ జోడించాడు. దాంతో, టీమిండియా 288/2తో సంతృప్తిగా తొలి రోజును ముగించింది.

## భారతదేశం నాకెంతో ఇష్టం..

**భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం**




ఇంగ్లండ్‌మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్ భారతీయులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. భారత్‌పై తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ సోషలమీడియా వేదికగా భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు.

'నా భారతీయ స్నేహితులందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. మీ దేశం అంటే నాకు చాలా ఇష్టం. ఇక్కడి ప్రజలంటే నాకు ఎంతో ఇష్టం. జైహింద్!'

## హకీ వరల్డ్ కప్‌లో భారత్ శుభారంభం!

**వేల్స్‌పై 3–1 ఘన విజయం.. హర్మన్‌ప్రీత్ సింగ్ డబుల్ ధమాకా!**




ఆమ్‌స్టెల్‌వీన్‌లో జరిగిన FIH పురుషుల హాకీ వరల్డ్ కప్ 2026 తొలి మ్యాచ్‌లో భారత్ అదరగొట్టింది. వేల్స్‌పై 3–1 తేడాతో విజయం సాధించి టోర్నీని ఘనంగా ప్రారంభించింది.

- హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్ల ద్వారా రెండు గోల్స్ చేసి భారత విజయానికి కీలకంగా నిలిచాడు.
- సంజయ్ 8వ నిమిషంలో భారత్‌కు తొలి గోల్ అందించాడు.
- హర్మన్‌ప్రీత్ 11వ, 43వ నిమిషాల్లో గోల్స్ సాధించాడు.

భారత్ ఆధిక్యాన్ని కొనసాగించగా, వేల్స్ 56వ నిమిషంలో ఒక గోల్ చేసింది.

INDIA **3 - 1** WALES

## బ్యాడ్మింటన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్.. ఢిల్లీలో సందడి!

**పీవీ సింధుపై భారీ అంచనాలు.. స్వదేశంలో పతకం కోసం స్టార్ షట్లర్ సిద్ధం!**



న్యూఢిల్లీలో ఆగస్టు 17 నుంచి 23 వరకు BWF వరల్డ్ ఛాంపియన్‌షిప్స్–2026 జరగనున్నాయి. 17 ఏళ్ల తర్వాత భారత్ ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీకి ఆతిథ్యమిస్తోంది.

- పీవీ సింధు మహిళల సింగిల్స్‌లో భారత్‌కు ప్రధాన ఆశాకిరణంగా నిలిచింది.
- ఆమె తొలి రౌండ్‌లో పెటిట్‌కు చెందిన సోఫియా నోవెల్‌తో తలపడనుంది.
- సింధు ఈ టోర్నీలో తన ఆరో ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతకం సాధించడమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది.

## 'నేను ముద్దు కూడా పెట్టలేదు- టాక్సిక్‌ను వల్గర్ అనడం తప్పు.'




రాక్ స్టార్ యష్ - డేరింగ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ డైరెక్షన్‌లో రానున్న సినిమా 'టాక్సిక్'. ఈ ట్రైలర్, సాంగ్స్‌లో ఉన్న బోల్డ్ సన్నివేశాలపై సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. ఇందులో మహిళను కించపరిచేలా చూపిస్తున్నారని, ఈ విధమైన సినిమాలను ప్రజలు కూడా ఆమోదించరని కొంతమంది నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో టాక్సిక్ సినిమాపై జరుగుతున్న నెగిటివ్ ప్రచారంపై యష్ స్పందించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ఓ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.

## ది ఇండియన్ బార్డర్.. దేశభక్తి ఉప్పొంగేలా

ఆదిత్య మీనన్, అజయ్, మురళీమోహన్, కిరణ్ యార్లగడ్డ, ఆదర్శ్ సింధు తులానీ, మేఘ శ్రీ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న చిత్రం 'ది ఇండియన్ బార్డర్'. డీఎస్ బాహా డైరెక్ట్ చేస్తున్నాడు.



**ఇండిపెండెన్స్ డే కానుకగా 'జిందా రహెన్ తో డ్యూటీ' సాంగ్ లాంచ్**

డీఎస్ బాహా రాసిన ఈ పాటను ఆనంద్ మంత్ర కంపోజిషన్‌లో శర్వావా పాడాడు.

THE INDIAN BORDER

